RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 295 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ ఆదివారం 13 - 9 - 2026 పేజీలు : 4 వెల : రూ. 1 - 00

### చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కి ఘన స్వాగతం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:** 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ శనివారం న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఆయనకు స్వాగతం పలికారు. పొరుగున ఉన్నవారితో స్నేహంగా ఉండటం, దీర్ఘకాల మైత్రిపై దృష్టిసారించడం వంటి అంశా లను అందులో ప్రస్తావించింది.

### బ్రిక్స్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు: మోదీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:** ఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ (దీ=×జూ) సదస్సు ప్రారంభ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. బ్రిక్స్ కూటమి ఏ రకమైన పాశ్చాత్య లేదా ఇతర వర్గానికి వ్యతిరేకంగా పనిచేసే వేదిక కాదని, అందరినీ కలుపుకొనిపోయే భాగస్వామ్య వేదిక అని ప్రధాని స్పష్టం చేశారు. భారత్ బ్రిక్స్ అధ్యక్షత వహించడంలో 'మానవాభివృద్ధే కీలకం' అనే నమూనాను అనుసరిస్తోందన్నారు. తద్వారా ఈ కూటమి సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేయడమే తమ ప్రాధాన్యత అని మోదీ తెలిపారు.

## గణేశ్ ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకూడదు

### : సీఎం రేవంత్ ఆదేశం..



**హైదరాబాద్,సెప్టెంబర్,12:** హైదరాబాద్: భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పండుగ వేళ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా సహాయ సహకారాలు అందించాలన్నారు. హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాలపై శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్, జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ, హైడ్రా కమిషనర్, పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలి. ఎక్కడెక్కడ మండపాలు ఏర్పాటు చేస్తున్నారో ముందుగానే సమాచారం అందిస్తే పోలీసులకు ట్రాఫిక్, బందోబస్తు నిర్వహణకు సులభంగా ఉంటుంది. మీ సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా నేనే సమీక్ష నిర్వహిస్తున్నా. నిర్వాహకులు మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే ఆ వివరాలను స్థానిక కమిషనరేట్‌కు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఊహించని పరిణామాలు జరిగినప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుంది. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మలకు ఏర్పాట్లు చేసినట్లే గణేశ్ నిమజ్జనాలకు అనుగుణంగా నిర్మాణ సమయంలోనే అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి. చెరువుల వద్ద చుట్టూ క్రేన్లు చేసేందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీసు శాఖలు నిరంతర పర్యవేక్షణ చేయాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి. పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమిం చాలి. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. పండుగ వేళ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్త వహించాలి. నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలి. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు.


## 'రూల్ టేకర్' కాదు, 'రూల్ షేపర్'గా మారాలి..

### బ్రిక్స్ వేదికపై మోదీ పిలుపు




**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:** 18వ బ్రిక్స్ సమావేశాలు న్యూఢిల్లీలో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్రమోడీ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, కీలక ప్రసంగం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గ్లోబల్ సౌత్‌కు అంతర్జాతీయ నిర్ణయాల్లో మరింత బలమైన స్వరం ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా బలహీనమైన, అభివృద్ధి చెందుతున్న దేశాలను "గ్లోబల్ సౌత్"గా వ్యవహరిస్తారు. ఇతరులు రూపొందించే నిబంధనల్ని అనుసరించే "రూల్ టేకర్"గా కాకుండా, నిబంధనలను రూపొందించే "రూల్ షేపర్"గా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మార్పుకు నాయకత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ స్పష్టం చేశారు. సవాళ్లను ఎదుర్కోవడంలో గ్లోబల్ సౌత్ ముందు వరసలో ఉన్నప్పటికీ, అంతర్జాతీయ నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనక వరసలో ఉందని అన్నారు. బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు,ప్రపంచ పాలనా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ అన్నారు. ప్రస్తుత పాలనా వ్యవస్థను "అధికార పిరమిడ్"తో పోల్చారు. ఇందులో అధికారం, నిర్ణయాధికారం పైస్థాయిలో కొన్ని దేశాలు వద్ద కేంద్రీకృతమై ఉంటుందని, దిగువ స్థాయిలో ఉన్న దేశాలు ఆ నిర్ణయాల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని రూపొందించే అవకాశం మాత్రం వారికి రావడం లేదని వివరించారు. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ పాలనలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు సమానమైన, ప్రభావవంతమైన భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందని మోడీ తన ప్రసంగంలో చెప్పారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరిగే ఈ సమావేశాలకు బ్రిక్స్ సభ్యదేశాలతో పాటు బ్రిక్స్ అవుట్‌రీచ్ దేశాలు హాజరయ్యాయి. చైనా అధ్యక్షుడు షిజిన్‌పింగ్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మహ్మద్ పెజెష్కియాన్ వంటి నేతలు హాజర య్యారు. బ్రిక్స్ కేవలం ఆర్థిక సహకార వేదికగా కాకుండా, ప్రపంచ వ్యవస్థలో సంస్కరణలు, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలకు బలమైన వేదిగాగా మారాలనే భారత వైఖరిని ప్రధాని మోడీ సభ్యదేశాధినేతల ముందు చెప్పారు. రాబోయే 20 ఏళ్ల కోసం కొత్త, ప్రతిష్టాత్మక కార్యాచరణ అవసరమని మోడీ అన్నారు. ఇందు కోసం ప్రాతినిధ్యం, స్పందనాత్మకత, నిబంధనల రూపకల్పన ఆధారంగా 10 అంశాలతో రోడ్‌మ్యాప్ ప్రతిపాదించారు. ఇందులో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(ఖచీూజ) సంస్కరణలను మోదీ ప్రస్తావించారు. భద్రతా మండలి సంస్కరణలను ఇకపై వాయిదా వేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు. ప్రపంచ ఆర్థిక సంస్థల్లో ఓటింగ్ హక్కులు, నాయకత్వ స్థానాలు, విధాన ప్రాధాన్యతలు ప్రస్తుత ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా ఉండాలని మోదీ అన్నారు.

## పశ్చిమాసియా సంక్షోభంపై బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలి: జిన్‌పింగ్





**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:** గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంక్షోభానికి పరిష్కారం చూపేందుకు బ్రిక్స్ దేశాలు ముందుండాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని కాపాడటంలో బ్రిక్స్ దేశాలు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు 'ప్రపంచంలో పెరుగుతున్న ఘర్షణలు, అస్థిరతల నేపథ్యంలో బ్రిక్స్ కూటమి మరింత బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలి. ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతంలో శాంతి, ప్రశాంతతను పునరుద్ధరించేందుకు సమష్టి ప్రయత్నాలు చేయాలి. ప్రాంతీయ సంక్షోభాలను సైనిక మార్గాల కంటే చర్చలు, దౌత్యపరమైన పరిష్కారాల ద్వారా పరిష్కరించేందుకు బ్రిక్స్ దేశాలు కృషి చేయాలని చైనా కోరుకుంటోంది' అని వ్యాఖ్యానించారు ప్రపంచ పరిణామాల్లో బ్రిక్స్ దేశాలు చరిత్ర సరైన వైపు నిలవాలని కూడా జిన్‌పింగ్ పిలుపునిచ్చారు . శాంతి, స్థిరత్వం, న్యాయం కోసం దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కాగా, పశ్చిమాసియా సంక్షోభ ప్రభావంతో సముద్ర మార్గాల భద్రత కూడా బ్రిక్స్ చర్చల్లో ప్రాధాన్యం పొందింది. నావికుల భద్రత కోసం బ్రిక్స్ దేశాల మధ్య అత్యవసర సహాయ నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని మోదీ ప్రతిపాదించారు.

## తెలంగాణ ఆర్థిక ప్రగతికి హైదరాబాద్ అత్యంత కీలక ప్రాంతం: మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్, సెప్టెంబర్ 12: హైదరాబాద్ మహానగరానికి డీసెంట్రలైజ్డ్ అడ్మినిస్ట్రేషన్ ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. వేగంగా ఎదుగుతున్న హైదరాబాద్‌ను రాబోయే 20 నుంచి 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నగర పాలనను మార్చాల్సి ఉందన్నారు. శనివారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతంగా, సమన్వయంతో పరిపాలన అందించాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా నగర పాలనను తీర్చిదిద్దాలని చెప్పారు. క్యూర్ యాక్ట్– 2026 ప్రధాన ఉద్దేశం ఇదేనని ఆయన స్పష్టం చేశారు. 400 ఏళ్ల చరిత్ర కలిగిన హైదరాబాద్.. ఎన్నో రాజ వంశాలు, సంస్కృతులను కలుపుకుని ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగిందని గుర్తు చేశారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు.. హైదరాబాద్ ప్రయాణం గొప్ప పరిణామానికి నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కొన్నిలక్షల జనాభా కలిగిన నగరం ప్రస్తుతం కోటికిపైగా ప్రజలు నివసించే మహానగరంగా విస్తరించిందని ఐటీ మంత్రి చెప్పారు. ఐటీ, ఫార్మా,బయో టెక్నాలజీ, ఏరోస్పేస్, డిఫెన్స్, లైఫ్ సైన్సెస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. హైదరాబాద్ గత వైభవాన్ని కాపాడుకోవడంతో పాటు భవిష్యత్ అవసరాలకు సిద్ధం కావాల్సి ఉందన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం రూపొందించి ప్రజల ముందు ఉంచిందని వివరించారు. 2034 నాటికి తెలంగాణను ఓ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్యాలను సాధించాలంటే హైదరాబాద్ మరింత అంతర్జాతీయ స్థాయికి చేరాలని అన్నారు. హైదరాబా ద్‌కు భారీగా పెట్టుబడులు రావడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. ఉద్యోగ అవకాశాలు పెరగాలని తెలిపారు.

## ఏకపక్ష యుద్ధాల్ని ఖండించిన బ్రిక్స్ దేశాలు.. ఉమ్మడి తీర్మానానికి అంగీకారం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:** బ్రిక్స్ దేశాలు ఉమ్మడి తీర్మానంపై ఏకాభిప్రాయానికి వచ్చాయి. శుక్రవారం రాత్రి నుంచి వేకువఝామున 4.00 గంటల వరకు జరిగిన చర్చల అనంతరం తీర్మానంపై ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఏకపక్షంగా జరుగుతున్న యుద్ధాల్ని ఖండించాలని బ్రిక్స్ దేశాలు నిర్ణయించాయి. అయితే, ఈ తీర్మానంలో ప్రత్యేకంగా ఏ దేశాన్నీ ప్రస్తావించలేదు. ఈ తీర్మానంపై ప్రకటన ఈ రోజు సాయంత్రం వెలువడే అవకాశం ఉంది. నిజానికి ఇది క్లిష్టమైన నిర్ణయం. ఎందుకంటే ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో ఉండి, సదస్సులో పాల్గొంటున్న ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియాలు పరస్పరం దాడులు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇలాంటి యుద్ధ వాతావరణంలో ఆయా దేశాల మధ్య ఒక తీర్మానంపై ఏకాభిప్రాయం కుదర్చడం సాధ్యం కాదు. కానీ, భారత దౌత్యనీతి, దేశం అనుసరిస్తున్న ప్రమాణాల ద్వారా ఏకాభిప్రాయం కుదిరింది. ఆయా దేశాల మధ్య ఉన్న బేధాభిప్రాయాలను పక్కనబెట్టి.. ఒప్పందం కుదిరేలా ఇండియా వ్యవహరించింది. ఈ తీర్మానంపై చివరగా సభ్య దేశాధినేతలు ఆమోదం తెలపాల్సి ఉంటుంది. అనంతరం దీనిపై ఉమ్మడిగా ప్రకటన చేస్తారు. ఈ సందర్భంగా దేశాధినేతలు కూడా పాల్గొంటారు. ప్రస్తుతం కూటమి దేశాల మధ్య వివిధ అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. సదస్సు జరిగే భారత్ మండపం వద్దకు ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అబుదాబి రాజు ప్రిన్స్ ఖలేద్ బిన్ మొహమ్మద్ అల్ నహ్యాన్ అక్కడికి చేరుకున్నారు. సమ్మిళిత ప్రపంచ పరిపాలన, బహుళపక్షపాతవాదాన్ని బలపరచడం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. న్యూఢిల్లీలో జరుగుతున్న ఈ సదస్సు ఆదివారం కూడా జరగనుంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా ఈరోజే ఢిల్లీ చేరుకున్నారు. ఇరాన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేసియా దేశాధినేతలు కూడా పాల్గొంటున్నారు.

## ఖైరతాబాద్ గణేష్‌కు భారీ రద్దీ.. ట్రాఫిక్ పోలీసుల బిగ్ ప్లాన్



**హైదరాబాద్,సెప్టెంబర్,12:** హైదరాబాద్‌లోనే అత్యంత ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ బడా గణేష్ దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా దాదాపు 30 లక్షల మందికి పైగా భక్తులు స్వామివారి దర్శనానికి వస్తారని అంచనా వేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ వెల్లడించారు. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ స్తంభించకుండా, భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా 500 మంది ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా విధుల్లో నియమించినట్లు ఆయన తెలిపారు. భక్తులు సులభంగా స్వామివారిని దర్శించుకోవడానికి వీలుగా నాలుగు వేర్వేరు మార్గాలను అందుబాటులోకి తెచ్చారు. వీఐపీల కోసం ప్రత్యేక రూట్‌ను కేటాయించగా, మెట్రో స్టేషన్ నుంచి దిగి వచ్చే భక్తులు నేరుగా దర్శనానికి వెళ్లేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రం కాకుండా ఉండాలంటే భక్తులందరూ ప్రజా రవాణా వ్యవస్థలైన మెట్రో, ఎంఎంటీఎస్ , ఆర్‌టీసీ స్పెషల్ బస్సులను ఎక్కువగా వినియోగించుకోవాలని జాయింట్ సీపీ కోరారు. ఒకవేళ సొంత వాహనాల్లో రావాల్సి వస్తే, కుటుంబ సభ్యులు లేదా మిత్రులు కార్ పూలింగ్ పద్ధతిని పాటించి ఒకే వాహనంలో రావడం ద్వారా రోడ్లపై వాహనాల రద్దీని గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. కేవలంవీకెండ్స్ లేదా సాయంత్రం వేళల్లోనే కాకుండా, సాధారణ రోజుల్లో (వీక్ డేస్) కూడా భక్తులు తమ దర్శన సమయాన్ని ప్లాన్ చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మెట్రోలో వచ్చే భక్తులు స్టేషన్ బయట ఉన్న ట్రాఫిక్ పోలీసుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఇక వాహనాలతో వచ్చే వారి సౌకర్యార్థం ఐమాక్స్ గ్రౌండ్, హెచ్ఎమ్‌డీఏ స్థలాలు, ఎన్టీఆర్ పార్క్ వెనుక భాగం,
నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాలలో భారీ పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 23వ తేదీ వరకు మాత్రమే బడా గణేష్ దర్శనం అం దుబాటులో ఉంటుందని, రాబోయే పది రోజుల పాటు భక్తులందరూ ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ విజ్ఞప్తి చేశారు.

## ఉల్లికి మళ్లీ రెక్కలు..!



హైదరాబాద్: ఉల్లి ఉలికిపాటుకు గురిచేస్తోంది. ధరల ఘాటు కన్నీళు పెట్టిస్తోంది. జూలైలో కిలో రూ.20 ఉండగా.. ప్రస్తుతం రిటైల్ మార్కెట్‌లో రూ.60 నుంచి70 వరకు పలుకుతోంది.

కాలనీల్లో రూ.80-- 90 వరకు అమ్ముతున్నారు. దీంతో కూరల్లో ఉల్లి వాడాలంటేనే వణుకు పుట్టించే పరిస్థితి నెలకొందని గృహిణులు చెబుతున్నారు. లెక్కేసుకుని మరీ కొంటున్నామని అంటున్నారు. హోటళు కేటరింగ్ వాళ్లు టిఫిన్లు, భోజనాల్లో ఉల్లి వాడకం తగ్గించడం గమనార్హం. ఉల్లి ధరల పెరుగుదలకు ప్రధాన కారణం సరఫరా తగ్గిపోవడమే. మలక్‌పేట మార్కెట్‌కు గతంలో ప్రతిరోజూ సుమారు 25 వేల బస్తాలు వచ్చేవి. ప్రస్తుతం 15 వేలకు పడిపోయాయి.

# సంపాదకీయం

## ఇండో-పసిఫిక్‌లో భారత్ వ్యూహాత్మక పంథా...

హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన సముద్ర వ్యూహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో అండమాన్- నికోబార్ దీవుల్లోని గ్రేట్ నికోబార్‌ను అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రంగా అభివృద్ధి చేయడం, ఇండోనేషియాలోని సబాంగ్ పోర్టును సముద్ర సేవలు, లాజిస్టిక్స్, బంకరింగ్, మరమ్మతులు, పర్యాటకం, మత్స్య పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాలు కొత్త ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులు పరస్పరం పోటీ పడేలా కాకుండా ఒకదానికొకటి తోడ్పడే విధంగా అభివృద్ధి చెందితే, భారత్- ఇండోనేషియా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడటంతోపాటు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత వ్యూహాత్మక ఉనికి కూడా గణనీయంగా పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత్ ఇండోనేషియా మధ్య సముద్ర సహకారం కొత్తది కాదు. 2018లో ఇరు దేశాలు ప్రకటించిన ఇండో- పసిఫిక్ సముద్ర సహకార ఉమ్మడి దృక్పథంలో అండమాన్ -నికోబార్ దీవులు, ఇండోనేషియాలోని అచె ప్రాంతాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలను విస్తరించాలని నిర్ణయించాయి. అలాగే సబాంగ్, పోర్ట్ బ్లెయిర్, హావ్‌లాక్ ప్రాంతాల మధ్య సముద్ర పర్యాటకాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించుకున్నాయి. అనంతరం అండమాన్- అచె అనుసంధానంపై సంయుక్త టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి అనేక సమావేశాలు నిర్వహించాయి. ఇటీవలి సంవత్సరాల్లో భారత సముద్ర వ్యూహంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే మలక్కా జలసంధికి అత్యంత సమీపంలో ఉన్న గ్రేట్ నికోబార్‌ను అంతర్జాతీయ స్థాయి ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రంగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో సుమారు 14.2 మిలియన్ టిఇయు సామర్థ్యం గల కంటైనర్ టెర్మినల్, గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యుత్ కేంద్రం, ఆధునిక పట్టణ నిర్మాణం వంటి అంశాలు ఉన్నాయి. ఇప్పటికే గలాథియా బే పోర్టు నిర్మాణానికి అవసరమైన అనుమతులు లభించడంతో ప్రాజెక్టు అమలు దశలోకి ప్రవేశించింది. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం భారత విదేశీ వాణిజ్యానికి అవసరమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ సేవల కోసం సింగపూర్, కొలంబో, పోర్ట్ క్లాంగ్ వంటి విదేశీ పోర్టులపై ఆధారపడాల్సిన పరిస్థితిని తగ్గించడం. భారత ఎగుమతులు, దిగుమతులు దేశీయ సముద్ర మౌలిక సదుపాయాల ద్వారా నిర్వహించే సామర్థ్యాన్ని పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశం. ఇదే సమయంలో సబాంగ్ పోర్టు ప్రాధాన్యం మరింత స్పష్టమవుతోంది. గ్రేట్ నికోబార్ ప్రధానంగా కంటైనర్ రవాణా, ట్రాన్స్‌షిప్‌మెంట్ కార్యకలాపాలపై దృష్టి సారిస్తే, సబాంగ్ పోర్టు సముద్ర సేవలు, నౌకలకు ఇంధన సరఫరా, మరమ్మతులు, లాజిస్టిక్స్, గిడ్డంగుల నిర్వహణ, మత్స్య పరిశ్రమ, సముద్ర పర్యాటకం వంటి రంగాల్లో ప్రత్యేకతను సాధించగలదు. ఈ విధంగా రెండు పోర్టులు పరస్పరం అనుసంధానమైతే మొత్తం అండమాన్ సముద్ర ప్రాంతం సమగ్ర సముద్ర ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకునే అవకాశం ఉంది. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో మలక్కా జలసంధికి అత్యంత కీలకమైన స్థానం ఉంది. ప్రతి సంవత్సరం లక్షకు పైగా వాణిజ్య నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణిస్తాయి. ప్రపంచ ఇంధన రవాణాలో కూడా ఈ జలసంధి కీలక పాత్ర పోషిస్తోంది. ఇలాంటి వ్యూహాత్మక ప్రాంతానికి సమీపంలో భారత్‌కు గ్రేట్ నికోబార్, మిత్రదేశమైన ఇండోనేషియాకు సబాంగ్ వంటి ఆధునిక సముద్ర కేంద్రాలు అందుబాటులో ఉండటం వాణిజ్యపరంగానే కాకుండా భౌగోళిక-రాజకీయ కోణంలో కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా చైనా తన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బిఆర్ఐ) ద్వారా సముద్ర, ఆర్థిక ప్రభావాన్ని విస్తరించేందుకు భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఇండోనేషియాలో కూడా చైనా అనేక ప్రాజెక్టులను చేపట్టినప్పటికీ, సబాంగ్ పోర్టు వాటిలో భాగం కాలేదు. గతంలో చైనా ఈ పోర్టుపై ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చినప్పటికీ, భద్రతా, వ్యూహాత్మక అంశాలను దృష్టిలో ఉంచుకుని ఇండోనేషియా ఆ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లలేదు. ఈ నేపథ్యంలో భారత్-ఇండోనేషియా భాగస్వామ్యంతో సబాంగ్ అభివృద్ధి చెందడం వ్యూహాత్మకంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ ప్రాజెక్టు అధికారికంగా ఏ దేశాన్ని లక్ష్యంగా చేసుకుని రూపొందించబడలేదని గుర్తుంచుకోవాలి. దీని ప్రధాన ఉద్దేశం ప్రాంతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహించడం, కనెక్టివిటీని మెరుగుపరచడం, సముద్ర ఆధారిత ఆర్థికాభివృద్ధికి ఊతమివ్వడమే. అయినప్పటికీ, మలక్కా జలసంధి సమీపంలో భారత్ తన సముద్ర సామర్థ్యాన్ని పెంచుకోవడం వల్ల ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక సమతుల్యత మరింత బలపడుతుందని అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ ద్వంద్వ వ్యూహం ద్వారా భారత్‌కు అనేక ప్రయోజనాలు లభించే అవకాశం ఉంది. మొదటిగా, గ్రేట్ నికోబార్ ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రంగా, సబాంగ్ సముద్ర సేవల కేంద్రంగా అభివృద్ధి చెందితే సముద్ర వాణిజ్యానికి బలమైన మౌలిక సదుపాయాల వ్యవస్థ ఏర్పడుతుంది. రెండవదిగా, అండమాన్- అచె అనుసంధానం బలోపేతం కావడం ద్వారా పర్యాటకం, వాణిజ్యం, మత్స్య పరిశ్రమ, స్థానిక ఉపాధి అవకాశాలకు కొత్తఊపు లభిస్తుంది. మూడవదిగా, భారత సముద్ర ఉనికి కేవలం భద్రతా అంశాలకే పరిమితం కాకుండా ఆర్థికాభివృద్ధి, ప్రాంతీయ భాగస్వామ్యంతో ముడిపడటంతో దీర్ఘకాలిక సహకారానికి బలమైన పునాది ఏర్పడుతుంది. భవిష్యత్తులో సబాంగ్‌ను గ్రేట్ నికోబార్‌కు ప్రత్యర్థిగా కాకుండా అనుబంధ సముద్ర కేంద్రంగా అభివృద్ధి చేయడం ఇండోనేషియాకు కూడా ప్రయోజనకరమే. అదే సమయంలో భారత్‌కు మలక్కా జలసంధి సమీపంలో వాణిజ్యం, లాజిస్టిక్స్, సముద్ర సేవలు, ప్రాంతీయ అనుసంధానానికి విస్తృతమైన నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుంది. మొత్తంగా చూస్తే గ్రేట్ నికోబార్ -సబాంగ్ ప్రాజెక్టులు కేవలం రెండు పోర్టుల అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే కావు.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# స్వల్పంగానే చమురు ఉత్పత్తి పెంపు..!

ముడిచమురు ఉత్పత్తిని స్వల్పంగా పెంచేందుకు చమురు అధికంగా ఎగుమతి చేసే ఒపెక్+ దేశాలు అంగీకరించాయి. వచ్చే నెలలో తమ రోజువారీ ఉత్పత్తిని అదనంగా 1,88,000 బ్యారెల్ల మేర పెంచాలని సౌదీ అరేబియా, రష్యా నేతృత్వంలో సమావేశమైన 7 ప్రధాన దేశాలు నిర్ణయించాయి. కొన్ని సంవత్సరాల క్రితం విధించుకున్న ఉత్పత్తి కోతలను పూర్తిగా ఎత్తివేయాలనే ఒపెక్+ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒపెక్+ తమ కోటాను రోజుకు 9,40,000 బ్యారెల్ల మేర పెంచాయి. ప్రపంచ చమురు డిమాండ్‌లో ఇది 1 శాతానికి సమానం. 2023లో ధరలను స్థిరంగా ఉంచడం కోసం ఉత్పత్తి కోతలను చేపట్టగా, గిరాకీ పెరిగాక.. ఉత్పత్తి పెంచుతూ వస్తున్నారు. సెప్టెంబరులో మరోసారి పెంపుతో ఉత్పత్తి కొవిడ్ ముందుస్థాయికి చేరుతుంది. అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం విజయవంతంగా కొనసాగితే, రాబోయే రోజుల్లో మార్కెట్‌లోకి మరింత చమురు సరఫరా అందుబాటులోకి రానుంది. పశ్చిమాసియా యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి మూతపడటంతో, గల్ఫ్ దేశాలు చమురు ఉత్పత్తిని, ఎగుమతులను పెంచలేకపోయాయి. దీంతో మార్చి నుంచి కోటా పెంపు నిర్ణయాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు హర్మూజ్‌లో రవాణా ప్రారంభమైనందున, ఆసియా దేశాల్లో చమురు నిల్వలు పెరిగాయి.



# అరేబియా తీరాన ఆధ్యాత్మిక అజేయ దీప్తి... సోమనాథ్ ఆలయం



అరేబియా సముద్ర అలలతో నిత్యం మ్రోగిపోతూ, భారతీయ ఆధ్యాత్మిక చైతన్యానికి శాశ్వత చిహ్నంగా నిలిచిన గుజరాత్ రాష్ట్రంలోని ప్రభాస్ పటణం సోమనాథ్ క్షేత్రం దేశ చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఆద్య జ్యోతిర్లింగంగా పూజలందుకుంటున్న సోమనాథ్ ఆలయం కేవలం భక్తి క్షేత్రం మాత్రమే కాదు; అది భారతీయుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి, నాగరికత సహనశక్తికి ప్రతీక. ఎన్నో విదేశీ దండయాత్రలు, దోపిడీలు, విధ్వంసాలు ఎదురైనా తిరిగి తిరిగి లేచి నిలబడిన ఈ దేవాలయం భారతదేశ చరిత్రలో “అజేయ ఆధ్యాత్మిక శక్తి”గా గుర్తింపు పొందింది. స్వాతంత్ర్యానంతరం ఈ ఆలయ పునర్నిర్మాణాన్ని దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించడం, ఇప్పుడు 75 సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఆలయాన్ని సందర్శించడం మరోసారి సోమనాథ్‌ను జాతీయ చర్చాంశంగా మార్చింది. సోమనాథ్ ఆలయ చరిత్ర పురాణ కాలం నుంచి ప్రారంభమవుతుంది. చంద్రుడు తన అత్తమామ అయిన దక్ష ప్రజాపతి శాపంతో కాంతిని కోల్పోయినప్పుడు ఈ క్షేత్రంలో పరమశివుని ఆరాధించి శాప విమోచనం పొందాడని శివ పురాణం, స్కాంద పురాణం, భాగవతం వంటి గ్రంథాలు వివరిస్తున్నాయి. “సోముడు” అంటే చంద్రుడు, “నాథుడు” అంటే పరమేశ్వరుడు. అందుకే ఈ క్షేత్రానికి “సోమనాథ్” అనే పేరు వచ్చింది. హిందూ సంప్రదాయంలో ఈ క్షేత్రానికి అత్యంత పవిత్ర స్థానం ఉంది. చరిత్రకారుల అంచనాల ప్రకారం సోమనాథ్ ఆలయం తొలి నిర్మాణం ప్రాచీన భారత కాలానికే చెందుతుంది. అనంతరం మౌర్యులు, చాళుక్యులు, ప్రతిహారులు, సోలంకీ రాజులు ఆలయాన్ని విస్తరించి మహత్తర శిల్పకళా సంపదగా తీర్చిదిద్దారు. సోమనాథ్ ఆలయం చరిత్రను పరిశీలిస్తే అది విదేశీ దండయాత్రలకు ప్రతిఘటించిన భారతీయ ఆత్మగౌరవ చరిత్రగా కనిపిస్తుంది. క్రీస్తు శకం 1025లో గజనీ మహ్మద్ భారీ సైన్యంతో సోమనాథ్‌పై దాడి చేసి ఆలయాన్ని ధ్వంసం చేశాడు. చరిత్రకారుల వివరాల ప్రకారం ఆలయంలో అపారమైన బంగారం, వెండి, రత్నాలు, వజ్రాలు నిల్వ ఉండేవి. గజనీ దాదాపు వేలాది ఒంటెలపై సంపదను తరలించాడని పాత వృత్తాంతాలు పేర్కొంటాయి. అయితే ఆలయం పూర్తిగా నశించలేదు. కొద్ది కాలానికే భక్తులు, స్థానిక రాజులు మళ్లీ పునర్నిర్మాణం చేపట్టారు. తర్వాత అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాధిపతులు, మొఘల్ దండయాత్రలు, చివరకు ఔరంగజేబు కాలంలో కూడా ఆలయం విధ్వంసానికి గురైంది. అయినప్పటికీ ప్రతి సారి సోమనాథ్ తిరిగి నిలిచింది. ఇదే ఈ క్షేత్ర విశిష్టత. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ రాజకీయ, సాంస్కృతిక చరిత్రలో సోమనాథ్ పునర్నిర్మాణం ఒక మహత్తర ఘట్టంగా నిలిచింది. దేశ సమైక్యతకు శిల్పిగా పేరుపొందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 1947లో జూనాగఢ్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిన తర్వాత సోమనాథ్‌ను సందర్శించారు. అప్పటికి ఆలయం శిథిలావస్థలో ఉండేది. ఆ దృశ్యాన్ని చూసిన పటేల్ “సోమనాథ్ పునర్నిర్మాణం భారత జాతీయ ఆత్మగౌరవానికి ప్రతీక కావాలి” అని ప్రకటించారు. ప్రభుత్వ నిధులతో కాకుండా ప్రజల విరాళాలతో ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కేంద్ర మంత్రి కేఎం మున్షీ ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. జామ్‌నగర్ మహారాజా దిగ్విజయ్ సింగ్ తదితరులు కూడా ఆర్థిక, పరిపాలనా సహకారం అందించారు. 1951 మే 11న సోమనాథ్ ఆలయంలో జ్యోతిర్లింగ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ స్వయంగా హాజరై ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంఘటన స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అత్యంత చారిత్రక పరిణామంగా నిలిచింది. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు చరిత్రకారులు పేర్కొంటారు. లౌకికవాద దేశంలో రాష్ట్రపతి ఒక మతపరమైన కార్యక్రమంలో పాల్గొనడం సరికాదని ఆయన భావించినట్లు చెప్పబడింది. అయినప్పటికీ రాజేంద్ర ప్రసాద్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. “సోమనాథ్ పునర్నిర్మాణం కేవలం దేవాలయ నిర్మాణం కాదు; విదేశీ దండయాత్రలతో దెబ్బతిన్న భారతీయ ఆత్మవిశ్వాస పునరుద్ధరణ” అని ఆయన చారిత్రక ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పటి భారతీయ సమాజంలో గొప్ప చైతన్యాన్ని కలిగించాయి. ప్రస్తుతం ఉన్న సోమనాథ్ ఆలయం చాళుక్య శైలిలో అద్భుతంగా నిర్మించబడింది. ఆలయ శిఖరం సుమారు 155 అడుగుల ఎత్తులో నిలిచి దూరం నుంచే భక్తులను ఆకర్షిస్తుంది. శిఖరంపై ప్రతిష్ఠించిన కలశం బంగారు తేజస్సుతో మెరిసిపోతుంది. ఆలయ ధ్వజస్తంభం సుమారు 37 అడుగుల ఎత్తులో ఉంటుంది. సముద్రతీరాన నిలిచిన ఈ ఆలయం శిల్పకళా వైభవానికి, భారతీయ వాస్తు సంప్రదాయానికి అద్దం పడుతుంది. ఆలయ ప్రాంగణంలోని “బాణస్తంభం” ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. ఈ స్తంభంపై “ఇక్కడి నుంచి దక్షిణ ధృవం వరకు మధ్యలో భూభాగం లేదు” అనే భావనతో సంస్కృత శాసనం చెక్కబడి ఉంది. భారతీయుల ప్రాచీన భౌగోళిక



జ్ఞానానికి ఇది ఒక గొప్ప నిదర్శనంగా భావిస్తారు. గత కొన్ని దశాబ్దాలుగా సోమనాథ్ క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. మోదీ సోమనాథ్ ట్రస్ట్‌కు అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో సముద్ర దర్శన్ మార్గం, విశాల యాత్రికుల వసతి గృహాలు, ఆధునిక భద్రతా వ్యవస్థలు, డిజిటల్ సేవలు, మ్యూజియం, ప్రదర్శన గ్యాలరీలు, సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటు చేశారు. సముద్ర తీరాన్ని అభివృద్ధి చేస్తూ “సముద్ర దర్శన్ పథ్” నిర్మించడం వల్ల యాత్రికులకు ప్రత్యేక అనుభూతి కలుగుతోంది. రాత్రి వేళల్లో ఆలయంలో నిర్వహించే లైట్ అండ్ సౌండ్ ప్రదర్శనలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు సోమనాథ్‌ను సందర్శిస్తున్నారు. ముఖ్య పర్వదినాల్లో రోజుకు లక్ష మందికి పైగా భక్తులు దర్శనం చేసుకుంటున్నట్లు ట్రస్ట్ అంచనాలు చెబుతున్నాయి. రైల్వే, జాతీయ రహదారులు, సమీప విమానాశ్రయాల అభివృద్ధి వల్ల దేశ నలుమూలల నుంచి యాత్రికులు సులభంగా చేరుకుంటున్నారు. గిర్ అటవీ ప్రాంతం, ద్వారక, దియూ వంటి పర్యాటక ప్రాంతాలతో అనుసంధానం కారణంగా సోమనాథ్ పర్యాటక కేంద్రంగా మరింత ప్రాధాన్యం పొందింది. హోటళ్లు, చిన్న వ్యాపారాలు, పూజా సామగ్రి విక్రయాలు, హస్తకళలు వంటి రంగాల్లో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

# కవితాలోకాన కల్పవల్లి.. దేవులపల్లి

తెలుగు భావ కవితా రంగంలో ఆయన ఒక ముఖ్య అధ్యాయం. ఆయన కవిత్వంలో భావుకత్వం వెల్లివిరుస్తుంది.. ఆయన రాసే గీతాల్లో లాలిత్యం పాఠకులను తన్మయత్వంలో మునిగితేలేలా చేస్తుంది. తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం. ఆంధ్రా షెల్లీగా ప్రఖ్యాతి గాంచి “కృష్ణపక్షం” వంటి గొప్ప రచనను తెలుగు పాఠకులకు అందించిన ఆ మేటి సాహితీ దురంధరుడే “దేవులపల్లి కృష్ణశాస్త్రి”. రేడియోలో లలిత గీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం దగ్గరలోని రామచంద్రపాలెం గ్రామంలో తమ్మన్నశాస్త్రి, సీతమ్మ దంపతులకు నవంబరు 1, 1897 తేదీన జన్మించారు. అతని విద్యాభ్యాసమంతా పిఠాపురం పాఠశాలలో సాగింది. పాఠశాల రోజుల్లోనే కూచి నరసింహం, రఘుపతి వెంకటరత్నం వంటి రచయితల వద్ద ఆంగ్ల సాహిత్యాన్ని ఔపోసన పట్టాడు కృష్ణశాస్త్రి. 1918లో విజయ నగరం వెళ్లి డిగ్రీ చేస్తున్న రోజుల్లోనే ఆయనకు కవిత్వం రాయడం పట్ల మమకారం ఏర్పడింది. డిగ్రీ పూర్తి చేసి పెద్దాపురంలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో చేరాక ఆయన పూర్తిస్థాయిలో రచనా వ్యాసంగాన్ని మొదలు పెట్టారు. బ్రహ్మసమాజం లోను, నవ్య సాహితీసమితి లోను సభ్యునిగా, భావ కవితోద్యమ ప్రవర్తకునిగా దేశమంతటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఎందరో కవులతోను, పండితులతోను పరిచయాలు కలిగాయి. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాన్ని అధ్యయనం చేశారు. పిఠాపురంలోని హరిజన వసతి గృహంతో సంబంధం ఏర్పరచుకొని హరిజనోద్ధరణ కార్యక్రమాలలో పాల్గొన్నందున బంధువులు అతనిని వెలివేశారు. అయినా వెనుకాడని కృష్ణశాస్త్రి వేశ్యావివాహ సంస్థను ఏర్పాటు చేసి ఎందరో కళావంతులకు వివాహాలు నిర్వహించారు. 1922లో కృష్ణశాస్త్రి సతీమణి అర్థాంతరంగా మరణించడంతో కొన్నాళ్లు అదే బాధలో గడిపారు ఆయన. అదే బాధలో అనేక విషాద కవితలు రాశారు. ఊహా ప్రేయసి, ఆత్మాశ్రయత్వం, ప్రవాసము, ఊర్వశి వంటి ఖండకావ్యాలు అలా పుట్టినవే. 1929లో రవీంద్ర నాథ్ టాగుర్‌తో ఏర్పడిన పరిచయం కృష్ణశాస్త్రి జీవితాన్ని మరో మలుపు తిప్పింది. మరిన్ని కవితా రచనలను చేసేలా ప్రేరేపించింది. లాలిత్యం, సారళ్యం, ప్రకృతి సౌందర్యం – కృష్ణశాస్త్రి పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షర రూపమిచ్చి భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విరహ గీతాల్ని రాసిన కవి. చందమామ లోని చల్లదనాన్ని, మందార పువ్వులోని మకరందాన్ని, గుండెలోని ఆర్ద్రతని రంగరించి రాస్తే అది కృష్ణశాస్త్రి పాటవుతుంది. పట్టు పరికిణిలో ఒదిగిన సింగారం కృష్ణశాస్త్రి పాట. ఆయన తెలుగు పదం అమ్మమ్మ చేతిలో నేతి నైవేద్యం. వర్షం వచ్చేముందు వీచే చల్లనిగాలి తెమ్మెర తనువును తాకితే ఎంత పులకరిస్తామో, కృష్ణశాస్త్రి కవిత వింటుంటే అదే పులకరింత వీనుల విందుగా వస్తుంది. భావ కవిత్వానికి సినిమా పాటల ద్వారా ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పాటు చేసి, దిశానిర్దేశం చేసిన అతి కొద్ది మంది కవులలో కృష్ణశాస్త్రి ముందుంటారు. తెలుగు సినిమాల్లో జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి.. అని భరతమాతను కీర్తించినా, జయ జయ జయ ప్రియ భారత జనయిత్రీ దివ్య ధాత్రి.. అంటూ దేశభక్తిని చాటినా.. ఆకులో ఆకునై , పువ్వులో పువ్వునై , నునులేత రెమ్మనై, సెలయేటిలో పాటనై, తెరచాటు తేటినై , నీలంపు నిగ్గునై... అని మగువ ఆర్ద్రతకు పెద్దపీట వేసినా అది కృష్ణశాస్త్రికే చెల్లింది. భావ కవిగా, ‘ఆంధ్రా షెల్లీ ’గా ప్రసిద్ధులైన దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి... 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో ‘మల్లీశ్వరి (1951)’తో చిత్రరంగంలో అడుగుపెట్టి, సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించి, మల్లీశ్వరితో ప్రారంభించి కృష్ణశాస్త్రి ఎన్నో చక్కని సినిమా పాటలు అందించారు. అవి సామాన్యులనూ, పండితులనూ కూడా మెప్పించే సాహితీ పుష్పాలు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించాడు. 1957లో ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తగా అనేక గేయాలు, నాటికలు, ప్రసంగాలు అందించారు. పిలచిన బిగువటరా, -- మనసున మల్లెల మాలలు,ఆకాశ వీధిలో హాయిగా,ఔనా.. నిజమేనా? సడి సేయకో గాలి ప్రతి రాత్రి వసంత రాత్రి, రానిక నీకోసం, ఆకులో ఆకునై, ఆరనీకుమా ఈ దీపం, గోరింట పూచింది, పగలైతే దొరవేరా, గట్టుకాడ ఎవరో, కుశలమా.. నీకు కుశలమేనా, చుక్కలతో చెప్పాలని, అడుగడుగున గుడి ఉంది, రావమ్మా మహాలక్ష్మి, ఎవరు నేర్పేరమ్మ ఈ కొమ్మకు, ఈనాటి బంధం ఏనాటిదో, వేళ చూస్తే.. సందె వేళ, చీకటి వెలుగుల కౌగిటిలో, పాడనా తెనుగు పాట, ఇది మల్లెల వేళయనీ, మావి చిగురు తినగానే, లాంటి పాటలు సినీ సాహిత్యంలో అజరామరాలు. 1975లో–ఆంధ్ర విశ్వవిద్యాలయం – కళాప్రపూర్ణ, 1978లో సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మ భూషణ్ దేవులపల్లి ని వరించాయి. 1964లో తిరుపతిలో అన్నమయ్య జయంతి ఉత్సవంలో కృష్ణశాస్త్రి పాల్గొన్నారు. ఆయన వెంట బాలాంత్రపు రజనీ కాంతరావు కూడా వెళ్ళారు. ఉపన్యాసం చదివేందుకు ఉద్యుక్తుడైన కృష్ణశాస్త్రి గొంతు బొంగురు పోయింది. దాంతో తన ఉపన్యాసాన్ని రజనీకాంతరావు చేత చదివించారు. వైద్య పరీక్షల్లో అది గొంతుక్యాన్సర్ అని నిర్ధారణ అయింది. మద్రాసులో కృష్ణశాస్త్రి స్వరపేటికను తొలగించారు. స్వరపేటిక తొలగించిన తరువాత కృష్ణశాస్త్రి దాదాపుపదహారేళ్లు బ్రతికినా, మూగవోయిన కంఠంతోనే అనేక సినిమాలకు పాటలు, ఆకాశవాణికి లలిత గీతాలు రాశారు. 1980 ఫిబ్రవరి 24నకృష్ణశాస్త్రి మరణించారు. షెల్లీ మళ్లీమరణించాడు’ అంటూ కృష్ణశాస్త్రి చనిపోయిన రోజున శ్రీశ్రీరోదించాడు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యానారాయణ స్పందిస్తూ ‘ఒక్క షెల్లీ యే కాదు, కీట్స్, వర్డ్స్‌వర్త్ వంటి మహాశయుల సంయుక్త స్వరూపం కృష్ణశాస్త్రి’ అన్నారు.

# పండుగలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల శుభ్రత పనులు...

## - జానకంపేట్‌లో ట్రాక్టర్,జేసీబీతో పిచ్చి మొక్కలు,చెత్త తొలగింపు.....

**ఎడపల్లి,సెప్టెంబర్ 12:**(ప్రజా గళం)నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో రాబోయే వినాయక చవితి,నవరాత్రి పండు గలను దృష్టిలో పెట్టుకుని గ్రామ పంచాయతీ పాలకవ ర్గం ఆధ్వర్యంలో రోడ్డు శుభ్రత పనులు చేపట్టారు. గ్రామంలో శనివారం చుట్టూ రోడ్డుపై పెరిగిన పిచ్చి మొ క్కలతో పాటు రాళ్లు,చెత్తాచెదారం తదితరాలను ట్రాక్టర్,జేసీబీ సహాయంతో తొలగించి రోడ్డును శుభ్రం చేశారు.పండుగల సందర్భంగా గ్రామంలో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే అవకాశం ఉన్నందున ముందస్తుగా రోడ్లను పరిశుభ్రంగా,సౌకర్య వంతంగా ఉంచేందుకు ఈ పనులు చేపట్టినట్లు గ్రామ ఉపసర్పంచ్ నీలం కృష్ణ,4వ వార్డు సభ్యుడు వెల్మల మురళీ తెలిపారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నీలం కృష్ణ మాట్లాడుతూ..గ్రామంలో పండుగలు ప్రశాంతం గా,భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా అవసరమైన ఏర్పాట్లపై పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారిం చిందన్నారు.రోడ్లపై పిచ్చి మొక్కలు,చెత్తాచెదారం, రాళ్లు ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే వాటిని తొలగిస్తున్నామని చెప్పారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్య త అని,గ్రామస్థులు కూడా తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు.గ్రామస్థు ల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టి జానకంపేట్‌ను మరింత పరిశు భ్రంగా,సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం 4వ వార్డు సభ్యుడు మురళీ మాట్లాడుతూ..వినాయక చవితి, నవరాత్రి పండుగల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొననున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లను శుభ్రం చేస్తు న్నామని అన్నారు.పండుగల సమయంలో ప్రజలు, యువత,భక్తులు రోడ్లపై రాకపోకలు సాగించేటప్పుడు ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీ పాలకవర్గం చేపడుతున్న పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామస్థులు సహకరించాలని, రోడ్లపై చెత్తను వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడ తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యుడు క్రాంతి



కుమార్,గ్రామ యువకులు పెరక రవి, చిలుక ప్రవీణ్,బొక్కెన శ్రీనివాస్,ప్రదీప్ గౌడ్,చేపూరి శ్రీనివాస్,పిట్ల రాము,సుంకరి నవీన్‌తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్"డీ"కొన్న ఘటనలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి...



బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 12: (ప్రజా గళం)బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఈ నెల 10న ద్విచక్ర వాహనం"ఢీ"కొని గాయపడిన గుర్తుతెలి యని వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెంది నట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.మృతు డి వయస్సు సుమారు 55-60 ఏళ్లు ఉంటుందని,కుడి చేతిపై శివుని పచ్చబొట్టు,కడియం ఉన్నట్లు చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకో వాలి.....

# సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి....

### విద్యుత్ వాడకంపై జాగ్రత్తగా ఉండాలి...

### - బోధన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.శ్రీనివాస్

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 12:** (ప్రజా గళం)వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతోఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ అలాగే ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వ యంగా ఉంటూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవా లని బోధన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. శ్రీనివాస్ అన్నారు.శనివారం బోధన్ రూరల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో గణేష్ ఉత్సవాల సమన్వయ సమావేశా న్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడు తూ..మండపాల నిర్వాహకులు ఆన్ లైన్ లో తప్పని సరిగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో జంతువులు సంచరిస్తూ ఉంటాయి,కావున రాత్రి సమయంలో మండపాల నిర్వాహకులు మండ పాల వద్దనే ఉండాలన్నారు.దుర్వ్యసనాలకు పాల్పడవ ద్దని ఆయన హెచ్చరించారు.ఉత్సవాల సమయంలో అలాగే నిమజ్జనం సమయంలో డీజే లకు అనుమతి లేదన్నారు.డీజే ల వలన ప్రాణాలు సైతం కోల్పోవలసి న పరిస్థితులు ఏర్పడుతున్నాయని గుర్తు చేశారు.సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చేసుకుని మండపాల వద్ద భక్తి పాటలు,సాంస్కృతిక,కోలాటాల వంటి కార్యక్రమా లను నిర్వహించుకోవాలని కోరారు.మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీస్ అలాగే సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులకు సమాచారం అందించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు.మండపాల కొరకు విద్యుత్ సదుపాయాన్ని ఉచితంగా అందించనున్నట్లు పరిధి ఏఈ కళ్యాణ్ స్పష్టం





చేశారు.కానీ మండపాల నిర్వాహకులు నాణ్య మైన విద్యుత్ వైర్ ను,ఎంసీబీలను బిగించుకోవడం వలన ప్రమాదాలు జరగకుండా ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనం సాయంకాలంలోపు ముగించుకున్నట్లయితే ఎలాంటి అసౌకర్యం ఉండదన్నారు.ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ అధికారులు, సిబ్బందికి సహక రించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం లో మండల తహసిల్దార్ అజ్మత్ నవాజ్.బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు.బోధన్ రూరల్ ఎస్ఐ.ఎం.రాజశేఖర్, పలు గ్రామాల సర్పంచ్ లు, పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు,నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 18 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలి,

### - లేనిపక్షంలో అన్నదాతల పక్షాన బీజేపీ పోరుబాట:

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి

**నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 12** (ప్రజాగళం)జిల్లాలో వ్యవసాయ రంగానికి లో-వోల్టేజ్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా రోజుకు 18 గంటల పాటు సరఫరా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా రైతాంగం సుమారు 2.5 లక్షల వ్యవసాయ పంపుసెట్ల కింద దాదాపు 6 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న అరకొర 7 నుంచి 8 గంటల కరెంట్ కూడా లో-వోల్టేజీతో వస్తుండటంతో వ్యవసాయ బోర్ల మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పంటలకు సకాలంలో నీరందక అన్నదాతలు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ



అధికారులు స్పందించి ఎలాంటి లో-వోల్టేజీ, సరఫరా అంతరాయాలు లేకుండా రోజుకు 18 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొతన్ కార్ లక్ష్మీనారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, తిరుపతిరెడ్డి, గంగారెడ్డి, కర్క గంగారెడ్డి, తోట చిన్నయ్య, రాజేశ్వర్ రెడ్డి, అన్నం గోపి, పద్మా రెడ్డి, జగన్ రెడ్డి, ఆనంద్, శంకర్ రెడ్డి, నాయిడి రాజన్న, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం

### - మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి 7 50 కోట్ల నిధులు మంజూరు.

**ఆర్మూర్ సెప్టెంబర్ 12** (ప్రజగళం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభిషేకం చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు పాలభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి 7.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గోనె లహరి రఘు మాట్లాడుతూ, ఎన్నో ఇండ్లుగా ఎదురుచూస్తున్న మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి మహర్దశ పట్టిందన్నారు. నిధులు మంజూరు చేయడంతో నూతన భవన నిర్మాణానికి త్వరలో నిర్మాణ పనులు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు నిరాజనాన్ని పలుకుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం ,అభివృద్ధికి ప్రజలు




పట్టం కడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రికి సీతక్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అధికార ప్రతినిధి సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, మాజీ పిసిసి కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్, రవి గౌడ్, సడక్ వినోద్, కోడిగల మల్లయ్య, నవీన్, గంగులి గౌడ్, నర్మే కాంగ్రెస్ నాయకులునవీన్, సల్మాన్ భూపేందర్ కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి, మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం పై రేవంత్ ఉద్దీన్ లా వ్యవహరిస్తున్నారు

### -బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి

**నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 12**( ప్రజాగళం )తెలంగాణ విమోచన దినోత్సవం పై రేవంత్ ఉద్దీన్ లా వ్యవహరిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఘాటుగా ఆరోపించారు. ముస్లింల సంతుష్టికరణ కొరకే రేవంత్ రెడ్డి సర్కార్ సెప్టెంబర్ 17 ను అధికారికంగా నిర్వహించడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆరోపించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోనూ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల కోసమే సెప్టెంబర్ 17 వేడుకలను నిర్వహించకుండా చేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి 'రేవంత్ ఉద్దీన్'లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.రజాకార్ల హయాంలో సాగిన బలవంతపు మతమార్పిడులు, రామ్‌జీ గోండ్ సహా వెయ్యి మందిని ఉరితీసిన నిర్మల్ ఉదంతం, వల్లాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన పది మంది బడిపిల్లల హత్య, గుండ్రంపల్లి బావిలో 200 మందిని ఊచకోత కోసిన అకృత్యాలను ఆయన గుర్తుచేశారు. కొమురం భీమ్, దొడ్డి కొమరయ్య వంటి వీరుల త్యాగాలతో పాటు సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ సంకల్పం, 'ఆపరేషన్ పోలో' సైనిక చర్యల ఫలితంగానే తెలంగాణ విముక్తి సాధించి భారతదేశంలో




విలీనమైందన్నారు.రజాకార్లు, ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే దుష్ట చతుష్టయం మరియు కుటుంబ పాలన నుంచి తెలంగాణకు పూర్తి విమోచన లభించాలని పేర్కొన్నారు.సెప్టెంబర్ 17ను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరపాలని, హైదరాబాద్ నడిబొడ్డున సర్దార్ పటేల్ భారీ విగ్రహం, ప్రపంచస్థాయి మ్యూజియం ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో అమరుల స్మారక కేంద్రాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. భైరాన్‌పల్లి, పరకాల వంటి పోరాట గ్రామాల్లో స్మారక స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఈ చరిత్రను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చాలని, విమోచన పోరాట ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొతన్ కార్ లక్ష్మీనారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, న్యాలం రాజు, పద్మరెడ్డి, బొబ్బిలి వేణు గోపాల్, పొతుల పురుషోత్తం, జగన్ రెడ్డి, ఆనంద్, శంకర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా గణపతి ఉత్సవాలు జరుపుకోవాలి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా.

### -ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండో రోజు మండపాలకు సహకారం..

**నిజామాబాద్ సిటీ , సెప్టెంబర్ 12**( ప్రజాగళం )సాంప్రదాయబద్ధంగా గణపతి ఉత్సవాలు నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండో రోజు శనివారం నగరంలోని మార్వాడిగల్లి లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో వినాయక ఉత్సవ నిర్వాహకులకు చెందాలను రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం తమ ట్రస్టు ద్వారా సహకారం అందిస్తామని గత సంవత్సరం 725 మండపాలకు అందించినట్లు పేర్కొన్నారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఈ ఏడాది కూడా సుమారు 800 మండపాలకు తన వంతు సహకారం ఉంటుందన్నారు.



వినాయకుడు కేవలం ఒక పండుగకు సంబంధించిన దేవుడు కాదని సంస్కృతి సనాతన ధర్మం ఐక్యతకు ప్రతీక అని చెప్పారు. వినాయకుడిని పూజిస్తే విఘ్నాలు తొలగి శుభాలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరు తమ మండపాల ముందు బాలగంగాధర్ తిలక్ చిత్రపటాన్ని ఉంచాలని సూచించారు. ఉత్సవాలతో అందరూ ఒకచోట చేరి సామూహిక ఐక్యతను పెంపొందించుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు కిసాన్ షాపింగ్ మాల్ వద్ద మట్టి వినాయకుల పంపిణీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# చందూర్ రైతులకు సాగునీటి వరం....

### రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచా రం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి..లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 12:**(ప్రజా గళం)బోధన్ డివిజన్ పరిధిలోని,బాన్సువాడ నియోజకవర్గం లో గల చందూర్ మండల కేంద్రంలో శనివారం చందూ ర్ లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచా రం శ్రీనివాసరెడ్డి,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకు సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా చందూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు పాల్గొన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్లను ప్రారంభించి సాగునీటిని విడుదల చేయ డంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చందూర్ మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి




మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాగా ఈ కార్యక్రమానికి ముందుగా చందూర్ బస్టాండ్ వద్ద బాన్సువాడ--నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఘనంగా ఆవిష్కరించా రు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు,రైతులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి...

**బోధన్ ప్రతినిధి,సెప్టెంబర్ 12:** (ప్రజా గళం)సిపిఐ(ఎం) పార్టీ జాతీయ కార్యదర్శిగా పనిచేసి పార్టీ బలోపేతానికి,అలాగే,రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, ప్రజలు,రైతులు,వ్యవసాయ కూలీలు,కార్మికుల,విద్యా ర్థుల సమస్యలు పరిష్కారానికి విస్తృతంగా కృషి చేశారాని సిపిఐ(ఎం)పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు యేశాల గంగాధర్ అన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యేశాల గంగాధర్ మాట్లాడుతూ..



ప్రపంచవ్యాప్తంగా వామపక్ష ఉద్యమాలు బలోపేతానికి కూడా పనిచేయడం జరిగింది అని,వారికి నివాళులు అర్పించడం అంటే వారిలాగే పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం పనిచేసి పని చేయడం వారికి అదే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ సభ్యులు కుప్రియాల బాలయ్య. మండల కమిటీ సభ్యులు.దాసారం ప్రకాష్,నల్ల సాయి లు.ఆసరి లింగం,దండు సాయిలు,శ్రీనివాస్ బోయి, సాయిలు,రాజేందర్,గంగాధర్,ఎగొండ తదితరులు పాల్గొన్నారు.

## వారానికి ఓ పాలి.. ఇక నీకు తిరుగుండదోయి..



కరివేపాకు సాధారణంగా మనం కూరల నుండి తీసి పక్కన పెట్టేస్తుంటాం. కానీ అదే కరివేపాకుతో అద్భుతమైన రుచికరమైన, ఆరోగ్యకరమైన పులుసును సులభంగా తయారు చేసుకోవచ్చు. కంటి చూపు మెరుగుపరచడం, జుట్టు ఆరోగ్యానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కరివేపాకు ఎంతో మేలు చేస్తుంది. ఈ వంటకం వారానికి ఒకసారైనా తింటే పిల్లలు కూడా ఇష్టంగా తింటారు. మనం ప్రతిరోజూ వండుకునే కూరల్లో అద్భుతమైన రుచిని, సువాసనను అందించే కరివేపాకును చాలామంది తినేటప్పుడు తీసి పక్కన పెట్టేస్తుంటారు. అయితే, ఈ కరివేపాకు కేవలం రుచి కోసమే కాకుండా, మన ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. కంటి చూపు మెరుగుపరచడం నుండి జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం వరకు, శరీరంలోని మలినాలను పోగొట్టి రక్తాన్ని శుద్ధి చేసే అద్భుతమైన శక్తి కరివేపాకుకు ఉంది.

కావలసిన పదార్థాలు: కరివేపాకు – 2 కప్పులు, నూనె – సరిపడినంత, ఆవాలు – అర స్పూన్, జీలకర్ర – పావు స్పూన్, ఎండుమిర్చి – 1, వెల్లుల్లి రెబ్బలు – గుప్పెడు, పచ్చిమిర్చి – 2–3 (ముక్కలు), ఉల్లిపాయలు – 4 (సన్నగా తరిగినవి), ఉప్పు – రుచికి సరిపడా, పసుపు –కొద్దిగా, కారం – 2 స్పూన్లు (తినే కారాన్ని బట్టి), బెల్లం – చిన్న ముక్క, చింతపండు రసం – నిమ్మకాయ సైజంత చింతపండు నుండి తీసినది, నీళ్ళు ? సరిపడినంత

తయారీ విధానం: 1. కరివేపాకు వేయించడం: ముందుగా స్టవ్ మీద కడాయి పెట్టి, రెండు మూడు స్పూన్ల నూనె వేసి వేడి చేయాలి. నూనె కాగిన తర్వాత కడిగి, తడి లేకుండా ఆరబెట్టిన రెండు కప్పుల కరివేపాకు వేసుకోవాలి. మంటను మీడియం ఫ్లేమ్ లో ఉంచి, కరివేపాకు క్రిస్పీగా అయ్యేంత వరకు కలుపుతూ వేయించాలి. సరిపడినంత నూనె వేసుకోవడం ముఖ్యం. వేగిన కరివేపాకును నూనె రాకుండా ఒక గిన్నెలోకి తీసుకుని, పూర్తిగా చల్లారిన తర్వాత మిక్సీ జార్ లో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. రోట్లో వేసుకున్నా బాగా మెత్తగా రుబ్బుకోవచ్చు. 2. పోపు తయారీ: కరివేపాకు వేయించిన నూనెలో కూరకి సరిపడినంత నూనె అదనంగా వేసుకోవాలి. నూనె కాగిన తర్వాత అర స్పూన్ ఆవాలు, పావు స్పూన్ జీలకర్ర, ఒక ఎండుమిర్చి వేసి ఒకసారి కలిపి, తొక్కలు వలిచిన గుప్పెడు వెల్లుల్లి రెబ్బలు వేసుకోవాలి. వెల్లుల్లి ఇష్టం లేని వారు స్కిప్ చేయవచ్చు. ఇవి వేగిన తర్వాత రెండు మూడు పచ్చిమిర్చిల ముక్కలు, సన్నగా తరిగిన నాలుగు ఉల్లిపాయల ముక్కలు వేసి రుచికి సరిపడా ఉప్పు కూడా కలపాలి.

# ఈ స్నాక్‌తో పిల్లలకు ఐరన్, కాల్షియం కొండంత బలం!



మన పూర్వీకులు రాగులతో చేసిన వంటకాలను ఎక్కువగా తీసుకోవడం వల్లే ఎంతో దృఢంగా, ఆరోగ్యంగా ఉండేవారు. ఈ మధ్యకాలంలో జనాల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగి మళ్లీ సిరిధాన్యాల వాడకం పెరిగింది. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రక్తహీనత, ఎముకల బలహీనత వంటి సమస్యలకు రాగులు ఒక సంజీవనిలా పనిచేస్తాయని పెద్దలు చెబుతున్నారు. మరి అంతటి పోషక విలువలున్న రాగి పిండితో ఎప్పుడూ ఒకే లాంటి టిఫిన్స్ తింటే బోర్ కొడుతుంది కదా. అందుకే ఎప్పటిలాగా రాగి దోసా, రోటీ, సంకటి లాంటివి కాకుండా కేవలం కొద్ది నిమిషాల్లోనే ఎంతో రుచికరమైన రాగి చెక్కలను ఎలా చేసుకోవాలో ఈ స్పెషల్ స్టోరీలో తెలుసుకుందాం? కావలసిన పదార్థాలు: రాగి పిండి/ బియ్యం పిండి (చెక్కలు క్రిస్పీగా రావడం కోసం)/ వేరుశెనగ పప్పులు (కొద్దిగా కచ్చాపచ్చాగా దంచినవి)/ నువ్వులు/ పచ్చిమిర్చి, అల్లం పేస్ట్/ కరివేపాకు, కొత్తిమీర తరుగు/ ఉప్పు (తగినంత)/ వెన్న లేదా వేడి నూనె (పిండి కలుపుకోవడానికి)/ డీప్ ఫ్రైకి సరిపడా నూనె తయారీ విధానం.. ముందుగా ఒక వెడల్పాటి గిన్నెలో రాగి పిండి, కొద్దిగా బియ్యం పిండి తీసుకోండి. అందులో నువ్వులు, కచ్చాపచ్చాగా దంచిన వేరుశెనగ పప్పులు, తగినంత ఉప్పు వేసి బాగా కలుపుకోండి. తర్వాత ఈ మిశ్రమంలో పచ్చిమిర్చి–అల్లం పేస్ట్, సన్నగా తరిగిన కరివేపాకు, కొత్తిమీర వేయండి. చెక్కలు సాఫ్ట్‌గా, క్రిస్పీగా రావడం కోసం కొద్దిగా వెన్న లేదా వేడి నూనె వేసి పిండిని బాగా ముద్దలా కాకుండా పొడిపొడిగా కలుపుకోవాలి. ఇప్పుడు కొద్దికొద్దిగా గోరువెచ్చని నీటిని పోస్తూ, చపాతీ పిండి కంటే కొంచెం గట్టిగా (మరీ జారుడుగా కాకుండా) ముద్దలా కలుపుకుని పక్కన పెట్టుకోవాలి. అలా పక్కన పెట్టుకున్న పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. ఒక ప్లాస్టిక్ కవర్ లేదా బట్టర్ పేపర్‌పై కొద్దిగా నూనె రాసి, ఈ ఉండలను చేత్తో పలచని చెక్కల్లా ఒత్తుకోవాలి. ఆపై కాగుతున్న నూనెలో వేసి రెండు వైపులా చక్కగా కాలే వరకు మీడియం ఫ్లేమ్‌పై డీప్ ఫ్రై చేయాలి. అంతే ఆరోగ్యకరమైన రాగి చెక్కలు రెడీ.

# మద్యం కాలేయానికే కాదు.. మెదడుకూ ముప్పే..!



మద్యం సేవించడం వల్ల కాలేయం, గుండెకు మాత్రమే నష్టం జరుగుతుందని చాలామంది భావిస్తుంటారు. అయితే, మద్యం ప్రభావం మెదడుపైనా తీవ్రంగా పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తరచూ లేదా అధికంగా మద్యం సేవించడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, నిద్ర నాణ్యత వంటి మెదడు పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని న్యూరాలజిస్టులు చెబుతున్నారు.

మెదడులో జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యానికి కీలకమైన హిప్పోక్యాంపస్‌పై మద్యం మొదట ప్రభావం చూపుతుంది. దీని వల్ల తాత్కాలిక జ్ఞాపకాలను దీర్ఘకాలిక జ్ఞాపకాలుగా మార్చే ప్రక్రియ దెబ్బతింటుంది. ఫలితంగా ఎక్కువ మద్యం సేవించినప్పుడు కొందరికి 'బ్లాక్‌అవుట్స్' ఏర్పడి, ఆ సమయంలో జరిగిన విషయాలు పూర్తిగా గుర్తు లేకపోవచ్చు. అంతేకాదు.. మద్యం జ్ఞాపకశక్తినే కాకుండా మెదడులోని ఫ్రంటల్ లోబ్‌పై కూడా ప్రభావం చూపుతుంది. ఈ భాగం ఏకాగ్రత, ప్రణాళిక, సరైన నిర్ణయాలు తీసుకోవడం, భావోద్వేగాలను నియంత్రించడం వంటి కీలక పనులను నిర్వహిస్తుంది. మద్యం ఎక్కువగా తీసుకునేవారికి సంభాషణలను అర్థం చేసుకోవడం, పేర్లు గుర్తుంచుకోవడం, సమస్యలను పరిష్కరించడం వంటి పనులు క్రమంగా కష్టమవుతాయి.

మద్యం తాగితే బాగా నిద్రపడుతుందని చాలామంది అనుకుంటారు. కానీ అది కేవలం తాత్కాలిక మత్తును మాత్రమే కలిగిస్తుంది.

## బాదం పప్పుతో మధుమేహానికి చెక్..!



భారతదేశంలో మధుమేహం బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ ఆందోళనకరంగా పెరుగుతోంది. బ్లడ్ షుగర్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి మందులతో పాటు మనం తీసుకునే ఆహార నియమాలు కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా ఉదయం పూట బ్రేక్‌ఫాస్ట్‌కు ముందు తీసుకునే ఆహారం రోజంతా మన జీవక్రియలను ప్రభావితం చేస్తుంది. అందుకే, డయాబెటిస్ ఉన్నవారు ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో నానబెట్టిన బాదంపప్పులను తినాలని వైద్యులు మరియు పోషకాహార నిపుణులు బలంగా సిఫార్సు చేస్తున్నారు. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది: బాదంలో మెగ్నీషియం ఖనిజం పుష్కలంగా ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారిలో చాలా మందికి మెగ్నీషియం లోపం ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. శరీరంలో తగినంత మెగ్నీషియం ఉంటే, అది ఇన్సులిన్ హార్మోన్ కణాల్లోకి గ్లూకోజ్‌ను పంపే ప్రక్రియను సులభతరం చేస్తుంది. అంటే బాదం తినడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా వాడుకుంటుంది. షుగర్ స్పైక్స్‌ను అడ్డుకుంటుంది: బాదంపప్పులలో కార్బోహైడ్రేట్లు చాలా తక్కువగా ఉండి, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఉదయాన్నే పరగడుపున వీటిని తినడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది.

# ఫుల్ యాక్షన్ మోడ్‌లో తాప్సీ.....



తాప్సీ పన్ను ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'గాంధారి'. ఇష్వాక్ సింగ్, స్వస్తిక ముఖర్జీ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీకి దేవాశిష్ మఖిజా దర్శకత్వం వహిస్తున్నాడు. కథ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ త్వరలో నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్ నెట్టింట వైరల్ అవుతున్నది. ఈ సినిమా కోసం తాప్సీ శారీరకంగా ఎంతో శ్రమ చేస్తున్నట్లు తెలుస్తోంది. మహాభారతంలోని గాంధారి పాత్ర స్ఫూర్తితో, ఆధునిక సమాజంలో ఒక తల్లి, అలాగే భార్య కోణంలో ఎదురయ్యే భావోద్వేగ ప్రాధాన్యతల్ని నేటి శైలిలో ఈ సినిమాలో చూపించనున్నారు.

విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం తాప్సీ కెరీర్‌లో మరొక ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా నిలవనుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందుకోసమే ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాల కోసం తాప్సీ కష్టపడుతూ తనను తాను మేకోవర్ చేసుకుంటుందని తెలుస్తుండగా.. అందుకు సంబంధించిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతూ సందడి చేస్తుంది. దీంతో ఈ సినిమా తాప్సీకి నిజంగా మంచి కమ్ బ్యాక్ ఇస్తుందంటూ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు నెటిజన్లు.

## ఒక జనరేషన్‌ను మార్చే సినిమా హుషార్ పిట్టలు....



యంగ్ నటులు అన్ష్, వాసవి గణేషన్ జంటగా నటించిన లేటెస్ట్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషార్ పిట్టలు'. బిక్షు దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన కంటెంట్‌తో సినిమాపై యూత్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ ఆకాశాన్ని అంటాయి. నెట్టింట సొంతం చేసుకున్న విశేష ఆదరణతో ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు ఆగస్టు 15న భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ నటి వాసవి గణేషన్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ప్రివ్యూ చూసి అందరూ ఎంజాయ్ చేస్తున్నారు.. పెద్ద స్క్రీన్‌పై సినిమా చూస్తూ పెద్ద పెద్ద కేకలు వేస్తున్నారు. వాళ్లు అలా ఎంజాయ్ చేస్తుంటే.. అరే ఈ సీన్ చేసినప్పుడు మేము ఇంత కష్టపడ్డాము కదా, మా కష్టానికి ఫలితం దక్కింది అనే ఆనందం వేస్తుంది.

మా సినిమాకు వస్తున్న ప్రివ్యూస్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా మా అమ్మమ్మ ఏజ్ ఉన్న వాళ్ళు వాళ్ల మనవరాళ్లతో వచ్చి ఈ సినిమా చూస్తు ఎంజాయ్ చేస్తున్నారు. వాళ్లు నా దగ్గరకు వచ్చిన తప్పకుండా హిట్ అవుతుంది, ఇది ఒక జనరేషన్ ను మార్చే సినిమా అని చెబుతుంటే నాకు చాలా సంతోషంగా అనిపించింది. వాళ్ల మనవరాళ్లు కూడా 'అక్క ఇలా జరుగుతుందా అక్కా.. నేను ఇలా చెయ్యను అక్కా.. మా వాళ్లను మంచిగా చూసుకుంటా' అని చెబుతున్నారు. ఇంత బాగా అర్థం చేసుకుని మంచి మంచి రివ్యూస్ ఇస్తున్నారు' అంటూ ఆనందం వ్యక్తం చేసింది వాసవి.

## భారీ షెడ్యూల్ పూర్తి చేసుకున్న భోగి




శర్వానంద్ – సంపత్ నంది కాంబినేషన్‌లో 'భోగి' అనే పవర్‌ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను ఆగస్టు 28న విడుదల చేయనున్నారు. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన అత్యంత కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.

## దుల్కర్ 'ఐ యామ్ గేమ్'



దుల్కర్ సల్మాన్ సినిమాలకు మాలీవుడ్‌లోనే కాదు, దక్షిణాది మొత్తం ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. ఆయన కొత్త సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే అంచనాలు మొదలవుతున్నాయి. ఇప్పుడు అదే స్థాయి హైప్ లో వెళ్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'ఐ యామ్ గేమ్'. అయితే ఈ మూవీ రిలీజ్ విషయంలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఆగస్టు 20న థియేటర్లలోకి రావాల్సిన ఈ సినిమాను మేకర్స్ అధికారికంగా వాయిదా వేస్తూ కొత్త రిలీజ్ డేట్ ను ప్రకటించారు. నహాస్ హిదాయత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఐ యామ్ గేమ్'ను ఇప్పుడు 2026 సెప్టెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణం సినిమా థియేట్రికల్ విడుదలను మరింత విస్తృతస్థాయిలో అందించడానికేనని నిర్మాతలు తెలిపారు. 'ఐ యామ్ గేమ్' పోస్ట్ ప్రొడక్షన్ పనులలో కొంత జాప్యం జరగడం, అలాగే ఈ చిత్రాన్ని మరిన్ని భాషల్లో పాన్–ఇండియా రేంజ్‌లో విడుదల చేయాలనే ప్లాన్ ఉండటం వల్ల వాయిదా పడినట్లు తెలుస్తోంది. మేకర్స్ కూడా ఇదే క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాను మొదట ఓనం కానుకగా 2026 ఆగస్టు 20న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com